ఖమ్మాన్ని సీతాకోక చిలుకలా మార్చా

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, అక్టోబర్ 21: రాజకీయాల్లో ఎలాంటి స్వార్థం లేకుండా నా ఖమ్మం .. అన్న భావనతో గొంగళిపురుగులా ఉన్న ఖమ్మాన్ని సీతాకొకచిలుకలా మార్చి నిరూపించామని మంత్రి అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని 26వ డివిజన్ బ్రాహ్మణ బజార్ నందు సర్వదేవ భట్ల అనంత రామం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి అజయ్‌కుమార్ మాట్లాడారు. ఖమ్మం నగరంలో జరిగిన పనులు మరెక్కడా జరగలేదని, 9 ఏళ్ల కాలంలో అభివృద్ధి తప్ప దేనిమీద దృష్టి పెట్టలేదన్నారు. చేసిన పనులన్నీ మీ స్వీయ అనుభవంలో ఉన్నాయన్నారు. గురువర్యులు అవధానుల ప్రసాద్ అవదాని ఆశీస్సులతో నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా విజయాన్ని సాధించానని, వారి లేని లోటు తెలుస్తున్నదని, వారి శిష్యులు ఆ బాధ్యత తీసుకొని నా విజయానికి కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో మన బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయకుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, పురోహిత సంఘం గౌరవాధ్యక్షుడు దుర్గా ప్రసాద్ శర్మ, వైదిక సంఘం కార్యదర్శి జగన్నాథ్ శర్మ, సతీష్ శర్మ, నాయకులు పగడాల నాగరాజు, పునుకొల్లు రాంబ్రహ్మం, గౌతం బాబా, అసిఫ్ అహ్మద్, డోకుపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

బీఆర్ఎల్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం, అక్టోబర్ 21: ఖమ్మం నగరంలోని వీడీయోస్ కాలనీలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో బీఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నదని, ప్రతి న్యాయవాద కుటుంబానికి రెండు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ వర్తించే విధంగా హెల్త్ కార్డ్స్ అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలతో పోలిస్తే ఖమ్మం జిల్లా ఎంతో అభివృద్ధి పథంలో నడుస్తున్నదని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడోసారి తనను గెలిపించి మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు ఇంకా 40 రోజులు మాత్రమే సమయం ఉన్నదని, ప్రతి ఒక్క న్యాయవాది న్యాయబద్ధంగా ఆలోచించి ఓటు వేయాలని, లీగల్ సెల్ న్యాయవాదులు బారాసకు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బిచ్చాల తిరుమలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, న్యాయవాదులు పొట్ల శ్రీకాంత్, కొత్తా వెంకటేశ్వరరావు, మామునేని మురళీధర్ రావు, పొట్ల మాధవరావు, మల్లాది వాసుదేవరావు, మేకల సుగుణారావు, పసుపులేటి శ్రీనివాస్, వనం కృష్ణవేణి, ముక్తేశ్వరరావు, ఇమ్మడి లక్ష్మీనారాయణ, ఎక్కిరాల రాంబాబు, సింగం జనార్దన్ తదితర జూనియర్, సీనియర్ మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీస్ అమరులకు ఘన నివాళి

పోలీస్ అమరవీరులకు నివాళి అర్పిస్తున్న కలెక్టర్, పోలీస్ కమిషనర్

మామిళ్లగూడెం, అక్టోబర్ 21: పోలీస్ అమరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ అధికారులు, సిబ్బంది శ్రద్ధాంజలి ఘటించారు. గార్డ్ ఆఫ్ హానర్ పరేడ్ ఇన్‌చార్జిగా ఆర్ఐ శ్రీశైలం వ్యవహరించారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వహణలో అసువులు బాసిన 189 మంది అమర వీరుల పేర్లను అడిషనల్ డీసీపీ లా ఎండ్ ఆర్డర్ ప్రసాద్ రావు చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం పోలీసులు తరచూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయక విధులు నిర్వహిస్తున్నారని, తీవ్రవాదం, ఉగ్రవాదం, అసాంఘిక శక్తులతో జరిగిన పోరాటాల్లో ఎంతోమంది పోలీసులు ప్రాణాలను కోల్పోయారని అన్నారు. ప్రజా రక్షణ కోసం, భవిష్యత్తు తరాల కోసం, పోలీసులు ఆహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సైతం శాంతియుత వాతావరణంలో నిష్పాక్షపతంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాం గం సిద్ధంగా ఉందన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నామన్నారు. పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులకు కలెక్టర్ చొరవతో 22 మంది కుటుంబాలకు ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అక్టోబర్ 25, 27న సైకిల్ ర్యాలీ, 26న రక్తదానం శిబి రం, 27న పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు, 28న ఆన్‌లైన్ ఓపెన్ హౌస్, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ట్రైనీ కలెక్టర్ మాయంక్‌సింగ్, అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు, ఏసీపీలు గణేష్, హరికృష్ణ, బస్వారెడ్డి, రహెమాన్, ప్రసన్నకుమార్, కృపాకర్, రవి, సారంగపాణి, శివరామయ్య, సాంబరాజు, నర్సయ్య, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో పువ్వాడ వసంతలక్ష్మి

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వసంతలక్ష్మి

ఖమ్మం, అక్టోబర్ 21: ఖమ్మం నియోజకవర్గ భబుఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి శనివారం నగరంలోని 55వ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. ఆ డివిజన్‌లో ప్రతి ఇంటింటికి వెళ్లి మంత్రి చేసిన అభివృద్ధిని వివరించారు. కేసీఆర్, కేటీఆర్ సహకారంతో ఖమ్మంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అన్నారు. ఖమ్మం మరింత అభివృద్ధి జరగాలంటే అజయ్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. కార్పొరేటర్ మోతారపు శ్రావణి, సుడా డైరెక్టర్, బీఆర్ఎస్ నగర మహిళా కమిటీ ఇన్‌ఛార్జి కొల్లు పద్మ, బీఆర్ఎస్ నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా పాల్గొన్నారు.

దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

పూజల్లో పాల్గొన్న జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు దంపతులు

రఘునాథపాలెం, అక్టోబర్ 21: శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చలువు పందిళ్లలో కొలువుదీరిన దుర్గమ్మ అమ్మవారు నిత్యం ప్రత్యేక పూజలు అందుకుంటోంది. శనివారం అమ్మవారు లలిత త్రిపురసుందరీ దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పాండురంగాపురం శ్రీరామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక పూజల్లో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి బత్తిని ఉపేందర్, ఉపాధ్యక్షుడు మాధవరావు, కోశాధికారి శీలం శ్రీను, సహాయ కార్యదర్శి జీ గోపి, వీరన్న, యం శ్రీను, రాంబాబు, ఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పక్కా ఆధారాలతోనే నగదు తీసుకెళ్లాలి : కలెక్టర్

మామిళ్లగూడెం, అక్టోబర్21: ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున వ్యాపారులు, ప్రజలు తాము ఇతర ప్రాంతాలకు లేదా వ్యాపార లావాదేవీలకు వినియోగించే నగదు, నగలకు సంబంధించి పక్కా ఆధారాలతోనే తీసుకెళ్లాలని కలెక్టర్ వీపీ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 103 కేసులు నమోదు చేసి రూ.2,60,39,172 సీజ్ చేశామని తెలిపారు. వాటిలో ఇప్పటి వరకు 85 కేసుల్లో సీజ్ చేసిన నగదుకు సంబంధించిన ఆధారాలను అధికారులను సమర్పించడంతో 1,80,29,610 విడుదల చేశామని పేర్కొన్నారు. ఇంకా 18 కేసులకు సబందించిన నగదు 80,09,562,పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి సంబంధించిన ఆధారాలు అందిస్తే వాటిని విడుదల చేస్తామని పేర్కొన్నారు.

విద్యుత్ శాఖలో బతుకమ్మ వేడుకలు

పూజలు చేస్తున్న ఎస్ఈ సురేందర్

మామిళ్లగూడెం, అక్టోబర్ 21: తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఖమ్మం సర్కిల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం సాయంత్రం కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఖమ్మం సర్కిల్ ఎస్ఈ సురేందర్ దంపతులు పూజలు చేసి వేడుకలను పారంభించారు. విద్యుత్ శాఖ క్రీడా సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. డిఈటి బాబురావు, డీఈలు వెంకటేశ్వర్లు, బద్రు, రామారావు, నాగేశ్వరరావు, అకౌంటెంట్ ఆఫీసర్లు, వివిధ ఉద్యోగ సంఘ నాయకులు తక్కిళ్లపాటి శేషగిరిరావు, ఏడీఈటీ సీహెచ్ సుధాకర్‌రావు, ఏడీఈ కమర్షియల్ సతీష్ పాల్గొన్నారు .

ఓటింగ్ యంత్రాలపై అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న మాస్టర్ ట్రైనర్ శ్రీరామ్

మామిళ్లగూడెం, అక్టోబర్ 21: శాసనసభ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్స్ వినియోగం తీరుపై అవగాహన కలిగి ఉండాలని మాస్టర్ ట్రైనర్ శ్రీరామ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐదు నియాజకవర్గాల సెక్టార్ అధికారులకు ఎలాక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, వీవీ ప్యాట్స్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బరిలో ఉన్న అభ్యర్థుల బ్యాలెట్ పత్రాన్ని సరిగా అమర్చింది లేనిది చూసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం శిక్షకులు వీటికి సంబంధించిన మ్యాన్యువల్స్‌పై సంపూర్ణ అవగాహన కలిగి సిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ ప్రక్రియ, మాక్ పోలింగ్ ప్రక్రియను ఎలా చేయాలన్న పద్ధతులపై మాస్టర్ ట్రైనర్ శిక్షకులకు వివరించారు. అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మాయంక్‌సింగ్, నోడల్ అధికారి విజయనిర్మల, మాస్టర్ ట్రైనర్స్ కె.శ్రీరామ్, మదన్ గోపాల్, ఐదు నియోజకవర్గాల సెక్టర్ అధికారులు పాల్గొన్నారు.

తులిశమ్మ మృతికి మంత్రి సంతాపం

నివాళులు అర్పిస్తున్న మంత్రి పువ్వాడ

ఖమ్మం, అక్టోబర్ 21: ఖమ్మం నగరానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సరుపుడి సతీష్, సరిపుడి గోపి సందేశ్ నాయనమ్మ తులిశమ్మ మృతికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. శనివారం చైతన్య నగర్‌లోని వారి ఇంటికి వెళ్లి భౌతికాయన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. నివాళి అర్పించిన వారిలో డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, జాబిశెట్టి శ్రీనివాస్‌రావు ఉన్నారు.

నారాయణరెడ్డి కుటుంబానికి పరామర్శ

నివాళ అర్పిస్తున్న బీఆర్ఎస్ లోక్‌సభా పక్షనేత, ఎంపీ నామా

ఖమ్మం, అక్టోబర్ 21: ఖమ్మం నగరానికి చెందిన నల్లమల పూర్ణచంద్రరావు సతీమణి లలిత ఇటీవల మృతిచెందింది. శనివారం హరిత గార్డెన్స్ నందు జరిగిన దశదిన కర్మకు ఎంపీ నామా నాగేశ్వరరావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే వీడీయోస్ కాలనీకి చెందిన ఒద్దు నారాయణరెడ్డి కుమార్తె అనూష ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట నల్లమల వెంకటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్, గొడ్డేటి మాధవరావు, పాటిబండ్ల ప్రసాద్, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616